క్లుప్తంగా

ఈఓగా కృష్ణ బాధ్యతల స్వీకరణ



ఆలమూరు: మండలంలోని చింతలూరులో వేంచేసిన నూకాంబిక అమ్మవారి ఆలయ ఈఓగా ఎంఎస్ఆర్ కృష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని పెనికేరు, మూలస్థాన అగ్రహారం గ్రామాల్లోని దేవాలయాలకు ఈఓగా పనిచేస్తున్న ఆయన నూకాంబిక అమ్మవారి ఆలయానికి అదనపు బాధ్యతలు తీసుకున్నారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల మనోభావాల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకూ ఈఓగా పనిచేసిన ఉండవల్లి వీర్రాజు పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి ఆలయానికి బదిలీ అయ్యారు.

రక్తదాన శిబిరం

రాజోలు: స్థానిక రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఏడిద కవీంద్ర ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని క్లబ్ నిర్వహించింది. శిబిరంలో 45 మంది కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ కాకినాడ నుంచి వచ్చిన వైద్య సిబ్బంది రక్తాన్ని సేకరించారు. రక్తదాతలకు అమలాపురం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సిబ్బంది బహుమతులు అందజేశారు. రక్తదాతలకు సంవత్సర కాలానికి గాను రూ.లక్ష మేర ఇన్సూరెన్స్ కల్పిస్తున్నట్టు బ్లడ్ బ్యాంక్ వైద్యుడు డాక్టర్ కామరాజు అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన కళాశాల ప్రిన్సిపాల్ సాయిబాబు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ రాజులను రోటరీ క్లబ్ అభినందించింది. క్లబ్ కార్యదర్శి లక్ష్మణరావు, ప్రతినిధులు కె.పూర్ణ చంద్రరావు, టి.శ్రీనివాసరావు, మహ్మద్ మొహిద్దీన్, దార్ల పెదబాబు, కె.రామకృష్ణ, కృష్ణమోహన్, బి.శ్రీను, సోమరాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డీఏకు గాయాలు

అంబాజీపేట: మాచవరం పంచాయతీ సమీపాన మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ (డీఏ)కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, తోటి ఉద్యోగులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చిరతపూడి సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న డీఏ పాలూరి అనూష విధి నిర్వహణలో భాగంగా అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి తన స్కూటీపై వెళుతుంది. అదే సమయంలో మాచవరం నుంచి అంబాజీపేట వైపు వెళుతున్న బొలెరో వ్యాన్ ఢీ కొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో అనూషకు తీవ్రగాయాలు కావడంతో 108లో అమలాపురం ఆస్పత్రికి తరలించారు.

లారీ యజమానుల ఆందోళన

ఆలమూరు: ఇసుక విధానంలో సమగ్ర మార్పులు తీసుకురావాలని ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల లారీ యజమానుల సమాఖ్య డిమాండ్ చేసింది. మండలంలోని జొన్నాడలోని ఇసుక ర్యాంపు వెళ్లే రహదారిలో మంగళవారం వారు ఆందోళన చేపట్టారు. జిల్లాలో ర్యాంపులన్నీ తెరిచి ఇసుక లభ్యతను సులభతరం చేయాలన్నారు. అలాగే లారీకి ఇసుక ఎగుమతుల సమయంలో నిర్వాహకులు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన చెందారు. ఇసుక సరఫరాపై ప్రభుత్వం, అధికారులు పునరాలోచన చేయాలని లారీ యజమానులు విజ్ఞప్తి చేశారు.

రాపాకను విమర్శించే స్థాయి లోకేశ్‌కు ఎక్కడిది...



మామిడికుదురులో మాట్లాడుతున్న మండల శాఖ అధ్యక్షుడు భగవాన్

మామిడికుదురు: ప్రజాక్షేత్రంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాపాక వరప్రసాదరావును విమర్శించే స్థాయి టీడీపీ నేత నారా లోకేష్‌కు ఎక్కడిదని వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్ ప్రశ్నించారు. మామిడికుదురులో ఎంపీటీసీ నయినాల సీతామహాలక్ష్మి స్వగృహం వద్ద మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దొడ్డి దారిని మంత్రి పదవిని చేపట్టిన లోకేష్‌ను ప్రజలు దారుణంగా ఓడించిన సంగతి గుర్తు లేదా అని ప్రశ్నించారు. అవాకులు చెవాకులు మాట్లాడితే ప్రజలతో పాటు వైఎస్సార్ సీపీ శ్రేణులు తగిన బుద్ధి చెబుతారని భగవాన్ హెచ్చరించారు. రాపాక అక్రమంగా ఆస్తులు సంపాదించి జైలుకు వెళ్లలేదన్నారు. అక్రమాలకు పాల్పడి రూ.కోట్ల ప్రజాధనం లూటీ చేసిన చరిత్ర టీడీపీ నేతలదని భగవాన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సమావేశంలో పార్టీ నేతలు నయినాల సత్యమూర్తి, ఎండీవై షరీఫ్, చేట్ల సత్యనారాయణ, కంచి శ్రీరామ్, మొల్లేటి సత్యనారాయణ, సర్కిల్ ముస్తఫా, మజహర్ అలీ, రఫీ తదితరులు పాల్గొన్నారు.

బంగారు పుస్తెలతాడు అపహరణ

మామిడికుదురు: మహిళ మెడలో బంగారు తాడు చోరీ చేసిన సంఘటనపై కేసు నమోదు చేశామని నగరం ఎస్సై పి.సురేష్ మంగళవారం తెలిపారు. పాశర్లపూడిలంకకు చెందిన పెదమల్లు వెంకట మంగతాయారు సోమవారం రాత్రి తన ఇంటి వాకిట్లో ముగ్గు వేస్తోంది. ఆ సమయంలో మంకీ క్యాప్ ధరించిన గుర్తుతెలియని వ్యక్తి వెనుక నుంచి వచ్చి, ఆమె మెడలోని బంగారు సూత్రాల తాడును లాక్కొని పరారయ్యాడు. గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై పరారయ్యాడని బాధితురాలు తెలిపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

గోరుముద్ద సామగ్రి పంపిణీ

అయినవిల్లి: చింతనలంక జెడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రభుత్వం చేపట్టిన గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేస్తున్న వంట పాత్రలను ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో వెలువలపల్లి సర్పంచ్ బొంతు మణి పాల్గొన్నారు.



అప్పనపల్లిలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు



చొప్పెల్లలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



మలికిపురంలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాపాక



కొత్తపేటలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు, ఎంప్లాయీస్ ప్రతినిధులు

పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

- ఎమ్మెల్యేలు జగ్గిరెడ్డి, చిట్టిబాబు, వరప్రసాదరావు
- జ్యోతిరావుకు నివాళులర్పించిన నేతలు

మామిడికుదురు: జ్యోతీరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు సూచించారు. పూలే వర్ధంతి పురస్కరించుకుని అప్పనపల్లిలో ఉన్న పూలే విగ్రహానికి ఎమ్మెల్యేతో పాటు పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అప్పనపల్లి కంకిపాటి సూర్యారావు, ఆదిలక్ష్మి ఫౌండేషన్ కళావేదికలో విగ్రహానికి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కంకిపాటి వెంకటేశ్వరరావు పూలమాల వేశారు. ఈ సందర్భంగా పూలే సేవలను ఎమ్మెల్యే చిట్టిబాబు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొంతు నీలిమ, కొమ్ముల రాము, పిచ్చిక చిన్న, గెడ్డం వెంకటేశ్వరరావు, తులా గోపాలకృష్ణ, బత్తుల జనార్దనరావు, గూటం శ్రీను, చిట్టాల సత్తిబాబు, కేదారశెట్టి మల్లి, గుడిమెట్ల పండు పాల్గొన్నారు.

ఆలమూరులో..

ఆలమూరు: అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహాత్మ జ్యోతీరావు పూలే సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని చొప్పెల్లలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం జ్యోతీరావు పూలే వర్ధంతి జరిగింది. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో జ్యోతీరావుపూలే వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. సర్పంచ్ దంగేటి చంద్రకళ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. అంటరానితరం, కుల వ్యవస్థ నిర్మూలనకు, మహిళోద్ధరణ కోసం అనేక సంస్కరణలు తీసుకు వచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అనంతరం జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు, ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు వాసనరాజు, సుంకర కామరాజు, దియ్యన పెదకాపు, పామర్తి శ్రీనివాసు, దూలం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో..

కొత్తపేట: ఈ దేశంలో సమానత్వం కోసం, ప్రతి ఆడపిల్లా చదువుకోవాలని పోరాడిన మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతీరావుపూలే అని బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నివాళులర్పించారు. పూలే వర్ధంతి పురస్కరించుకుని స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లో పూలే విగ్రహానికి పార్టీ నాయకుడు మట్టపర్తి సూర్యచంద్రరావు, బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ కుల వివక్షత సమాజాన్ని పట్టి పీడిస్తున్న రోజుల్లో పూలే ఈ అసమానతలు తొలగింపునకు నడుం కట్టారని తరువాత కాలంలో ఎందరో యోధులు ఆయన బాటలో చేసిన కృషి మేరకు సమాజంలో సమానత్వం ఏర్పడుతూ వచ్చిందన్నారు. కార్యక్రమంలో బీసీ ఎంప్లాయిస్ నాయకులు పితాని నాగేశ్వరరావు, టి.విజయకృష్ణ, ఆదివారపుపేట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఆర్ఎస్‌బీసీ కన్వెన్షన్ హాల్ వద్ద జ్యోతీరావుపూలే విగ్రహానికి శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అవిడి సర్పంచ్ రెడ్డి చంటి, మండల శెట్టిబలిజ సంఘం గౌరవాధ్యక్షుడు రెడ్డి రామకృష్ణ, అధ్యక్షుడు కముజు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు పూలే విగ్రహానికి నివాళులర్పించారు.

అంబాజీపేటలో..

అంబాజీపేట: ఎంతో మంది వెనుకబడిన తరగతులతో పాటు ఇతర సామాజిక వర్గాలకు విద్యాదానంతో పాటు పలు సంస్కరణలు చేసిన మహామనిషి జ్యోతీరావ్‌పూలే అని ఉభయ గోదావరి జిల్లాల గ్రీవెన్స్ కన్వీనర్ పేరి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగవరపు నాగరాజు, వైస్ ఎంపీపీ నేతల నాగరాజులు అన్నారు. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్ అధ్యక్షతన జ్యోతీరావు పూలే వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం కడలి సాయిరామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

మలికిపురంలో..

మలికిపురం: స్థానిక పూలే-అంబేడ్కర్ భవనంలో మంగళవారం మహాత్మ జ్యోతీరావు పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ఆయన విగ్రహంతో పాటు, బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కె.అశోక్, చింతా రాజబాబు, గెడ్డం తులసీ భాస్కరరావు, రొక్కాల వెంకట్, కోళ్ల వేణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనే రావాలి

- ఊరూరా 'వై ఏపీ నీడ్స్ జగన్'
- పాల్గొన్న పార్టీ నాయకులు



కొత్తపేటలో వలంటీర్లు, గృహ సారథులకు ప్రశ్నావళి కిట్ బ్యాగ్‌లు అందజేస్తున్న అముడా చైర్మన్ దేవిడ్‌రాజు



శృంగవరప్పాడులో డోర్ టూ డోర్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్న జెడ్పీటీసీ అన్నపూర్ణ, పార్టీ శ్రేణులు

కొత్తపేట: రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అముడా) చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు అన్నారు. కొత్తపేట సచివాలయం-3 వద్ద మంగళవారం సాయంత్రం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన సభలో అముడా చైర్మన్ డేవిడ్‌రాజు, ఎంపీపీ ఎం.గంగాధరరావు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ముందుగా పార్టీ పతాకాన్ని డేవిడ్‌రాజు ఆవిష్కరించారు. అనంతరం ఈ సచివాలయం పరిధిలో ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ), పరోక్ష ప్రయోజనాలు (నాన్ డీబీటీ) కింద మొత్తం సుమారు రూ.20.16 కోట్ల లబ్ధిని ఆయా పథకాల వారీగా డిస్‌ప్లే చేయగా వారు ఆవిష్కరించారు. మళ్లీ జగన్ సీఎం అయితే ఇంతకు మించి సంక్షేమ పథకాలు అమలవుతాయని, అందుకు ఇక్కడ మన ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిని కూడా మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వలంటీర్లు, గృహ సారథులకు లబ్ధిదారులకు ఇచ్చే ప్రశ్నావళి కిట్ బ్యాగులను అందజేశారు. ముందుగా జ్యోతీరావుపూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పేపకాలయ బ్రహ్మానందం, మండల మహిళా విభాగం కన్వీనర్ పోతుల చంద్రావతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు సలాది బ్రహ్మాజీ, సచివాలయం, బూత్ కమిటీ కన్వీనర్లు రాయుడు కృష్ణ, యాళ్ల బంగార్రాజు, సారమ్మ, కింతాడ సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి వీవీ రామన్ తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టిస్తున్నారని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు అన్నారు. మొసలపల్లిలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చినబాబు ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డును, పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ సంక్షేమం పేరుతో ప్రతి కుటుంబానికి ఎంతో లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, దంతులూరి శ్రీనురాజు, కట్టా గోపాలకృష్ణ, దంతులూరి గాంధీ రాజు, బొక్కా వెంకటేశ్వరరావు, ఉందుర్తి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు: రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనను ప్రజలు కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్ పేర్కొన్నారు. రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం మంగళవారం గెద్దాడ గ్రామంలో జరిగింది. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధిలో నడిపించడంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగన్ పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని చెప్పారు. సమావేశంలో సర్పంచ్ గుబ్బల గీతాభవాని, ఎంపీటీసీ జవ్వాది పద్మావతి, ఉప సర్పంచ్ నేదూరి రాంబాబు, వెంకటేష్, రాజేష్, నయినాల సత్యమూర్తి, ఎండీవై షరీఫ్, చేట్ల సత్యనారాయణ, పాల్గొన్నారు.

పి.గన్నవరం: ఎల్.గన్నవరంలో మండల జేసీఎస్ కన్వీనర్ దొమ్మేటి దుర్గారావు ఆధ్వర్యంలో మంగళవారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల డిజిటల్ బోర్డు, పార్టీ పతాకాన్ని సొసైటీ చైర్మన్ యన్నాబత్తుల ఆనంద్ ఆవిష్కరించారు. పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించారు. పార్టీ నాయకులు మానుకొండ ప్రసాద్, చిట్టాల ఆర్యశ్రీను, గనిశెట్టి గణపతి, కొల్లు నాగేంద్ర, కొప్పాడి సూరిబాబు, చందాడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సఖినేటిపల్లి: శృంగవరప్పాడులో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్స్ జగన్) డోర్ టూ డోర్ క్యాంపెయిన్ వైఎస్సార్ సీపీ శ్రేణులు నిర్వహించారు. పార్టీ మండల ప్రెసిడెంట్ కుసుమ చంద్రశేఖర్, జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, విజయాలను తెలియజేశారు. వీటితో పాటు ఏపీకి జగన్ ఎందుకు అవసరం బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్, గృహసారథి, వలంటీర్లు పాల్గొన్నారు.

కేవీకే రాజు అందరికీ ఆదర్శం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కుప్పుస్వామి

కొత్తపేట: కృషి, పట్టుదలతో నాగార్జున సంస్థను స్థాపించి సుమారు 20 వేల కుటుంబాల జీవనోపాధికి దోహదపడిన కనుమూరి వెంకటకృష్ణంరాజు (కేవీకే రాజు) అందరికీ ఆదర్శం కావాలని నాగార్జున అగ్రికెమ్ లిమిటెడ్ (ఎన్ఏసీఎల్) కుప్పుస్వామి (హైదరాబాద్) సూచించారు. మండలంలోని గంటి సమీప ఈతకోట ఫ్యాక్టరీ ప్రాంగణంలో మంగళవారం కంపెనీ వ్యవస్థాపకుడు కేవీకే రాజు జయంతి, సంస్థ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీజీఎం బి.శ్రీనివాసరావు అధ్యక్షతన సభ నిర్వహించగా కుప్పుస్వామి పాల్గొని మాట్లాడారు. కేవీకే రాజు విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీకే రాజు సేవలను వారు కొనియాడారు. సీనియర్ ఉద్యోగులకు అవార్డులు ప్రదానం చేశారు. మండలంలోని గంటి, పలివెల, రావులపాలెం మండలం ఈతకోట ప్రభుత్వ పాఠశాలల నుంచి ఉత్తమ ఉపాధ్యాయులు, విద్యార్థులను సత్కరించారు. అలాగే వివిధ పోటీల్లో విజేతలైన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌పీడీ హెడ్ పి.శుభాకర్, ప్రొడక్షన్ హెడ్ ప్రవీణ్‌కుమార్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కనుల వైకుంఠంగా ధర్మపథం

అయినవిల్లి: మండలంలోని చింతనలంకలో అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి, వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానాల సంయుక్త ఆధ్వర్యంలో ధర్మపథం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వామివార్లకు జరుగుతున్న పూజలను ఆయన దగ్గరుండి వీక్షించారు. హిందూ ధర్మప్రచారంలో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమం ప్రజల్లో భక్తి భావం పరిఢవిల్లుతోందన్నారు. తొలుత గ్రామంలో స్వామివార్లను ఊరేగించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితుల ఆధ్వర్యంలో విశేష పూజలు జరిపారు. భక్త జనసంద్రంగా గ్రామం మారింది. విఘ్నేశ్వరస్వామి, వేంకటేశ్వరుని నామార్చనతో గ్రామం మార్మోగింది. స్వామివార్లకు విశేషాభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. స్వామివార్లను వివిధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుత్తుల నాగబాబు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.



ధర్మపథం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు తదితరులు

రాజకీయ పార్టీల నాయకులతో ఈఆర్ఓ సమావేశం

పి.గన్నవరం: ఓటర్ల జాబితాల్లో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలపై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి రమణారెడ్డి మంగళవారం సమావేశం నిర్వహించారు. తహసీల్దార్లు జి.రవీంద్రనాథ్ ఠాగూర్, రియాజ్ హుస్సేన్, డీటీ బి.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చిన ప్రభుత్వాన్ని కొనసాగించండి



అంతర్వేదికరలో మహిళలకు పథకాల బ్రోచర్ ఇస్తున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

సఖినేటిపల్లి: ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు ఇచ్చిన మాటలకు కట్టుబడి, చెప్పిన అన్ని హామీలను నెరవేర్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కొనసాగించుకోవాలని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం అంతర్వేదికరలో ఎమ్మెల్యే రాపాక, అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి సీఎం జగన్ పాలనలో ఆయా కుటుంబాలకు అందించిన సంక్షేమ ఫలాలు వివరించే బ్రోచర్లను ఎమ్మెల్యే అందజేశారు. సాంకేతిక కారణాల రీత్యా అర్హులకు పథకాలు అందకపోతే వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే రాపాక మాట్లాడుతూ, రాష్ట్రానికి జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటేనే అభివృద్ధి చెందుతుందన్నారు. జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, ఎంపీపీ వీరా మల్లిబాబు, పార్టీ మండల ప్రెసిడెంట్ కుసుమ చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ పెదపాటి నాగలక్ష్మి, నెడ్‌క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్, గ్రామ అధ్యక్షుడు కొల్లాబత్తుల ధర్మారావు, నాయకులు కేఎస్ఎన్ రాజు, గెడ్డం అమ్ములు, దొంగ నాగ సత్యనారాయణ, దూది త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రగతి.. సీఎం జగన్‌కే సాధ్యం

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి
- చొప్పెల్లలో గడప గడపకూ..



చొప్పెల్లలో మహిళలకు సంక్షేమ పథకాల బ్రోచర్ ఇస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

ఆలమూరు: రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించి పేద వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే సాధ్యమని కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని చొప్పెల్ల-1 గ్రామ సచివాలయ పరిధిలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, సర్పంచ్ దంగేటి చంద్రకళ, గ్రామ కమిటీ అధ్యక్షుడు వాసన రాజు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామస్తుల నుంచి అపూర్వ స్పందన లభించింది. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి పారదర్శకతే ప్రామాణికంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిని వివరిస్తూ, ప్రజలందరినీ ఆప్యాయతతో పలకరిస్తూ, గ్రామస్తులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలతో పాటు అదనంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల కుటుంబాలకు కలిగిన లబ్ధిని గణాంకాలతో సహా ఆయన వివరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల కోవిడ్-19 సమయంలో ప్రజలకు కలిగిన మేలును, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది అందించిన సేవలను ప్రజలకు తెలియజేశారు. పేదల అభ్యున్నతికి, మహిళల ఆర్థిక స్వావలంబనకు అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం వైఎస్ జగన్‌ను రాబోయే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు నవరత్నాల వల్ల రికార్డు స్థాయిలో రూ.16.8 కోట్ల లబ్ధి చేకూర్చిన ప్రభుత్వానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ తోరాటి దుర్గా రావు, మాజీ ఉప సర్పంచ్ సుంకర కామరాజు, మోటుపల్లి వెంకన్న, నల్లి రాజు, జాంప్రోలు అబ్బు, మోర్త వెంకటనరేష్, తోరాటి నారాయణస్వామి, రావాడ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.